10న సదరం స్లాట్ బుకింగ్

సుభాష్‌నగర్, జూన్ 8: సదరం శిబిరానికి హాజరుకావడానికి ఈనెల 10న స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12 నుంచి 27 వరకు నిర్వహించే సదరం శిబిరానికి హాజరుకావడానికి ఈనెల 10 ఉదయం 11.30 గంటల నుంచి మీసేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. మీసేవాలో బుక్ చేసుకున్న రశీదుతోపాటు పాస్‌పోర్టు సైజు ఫోటో, ఆధార్‌కార్డు జిరాక్స్‌తో సదరం శిబిరానికి హాజరు కావాలని పేర్కొన్నారు. 12న వినికిడి, మూగ, 19న కంటి చూపు, 24న మానసిక రోగులు, 27న ఆర్థో శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.



ఏం కొనేటట్టు లేదు

- చుక్కలు చూపుతున్న నిత్యావసరాలు
- భారీగా పెరిగిన పుస్తకాలు, బ్యాగులు, యూనిఫారాల ధరలు
- జూన్ వచ్చిందంటే సగటు జీవుల గుండెల్లో దడ

కరీంనగర్ టౌన్, జూన్ 8: అన్ని వస్తువుల ధర రోజురోజుకు పెరుగుతున్నాయి.. ఇంటి అద్దెలు, బియ్యం, పప్పులు, ఉప్పులు, నూనెల వంటి నిత్యావసర వస్తువులతో పాటు కూరగాయలు, చికెన్, మటన్, చేపలు, కోడిగుడ్ల ధరలతో ఉక్కిరిబిక్కి వుతు న్నారు. వీటికితోడు పిల్లల చదువుల భారం పేద, మధ్యతరగతి ప్రజల పద్ద ఎత్తున పడుతోంది. జూన్ వచ్చిందంటే చాలు గుండెల్లో దడ పుడుతోంది. చాలీచాలనీ వేతనాలతో బతు కీడుస్తున్న సామాన్య, పేద ప్రజలు ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న ధరలతో కడుపునిండా భోజనం కూడా చేసే పరిస్థితి లేదు.మరోవైపు పిల్లలకు నాణ్యమైన విద్యనందించే అవకాశాలే లేకుండా పోతున్నవి. చదువుకునే పరిస్థితి ఇప్పుడు చదువు'కొనే' విధంగా మారింది.

● 25 శాతం వరకు పెరిగిన ధరలు

పిల్లలను పాఠశాలలు, కళాశాలల్లో చేర్పిస్తే వేలు, లక్షల్లో ఫీజులు చెల్లించాల్సి రావడమే కాకుండా పుస్తకాలు, నోట్ బుక్కులు, బ్యాగ్‌లు, యూనిఫామ్స్, బెల్ట్, షూస్ ఇలా అవసరమైన ప్రతి వస్తువు ధరలు గత ఏడాదితో పోల్చితే ఈయేడు 20 నుంచి 25 శాతం పెరిగాయి. వాటిని కొనేందుకు తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ పాఠశా లల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఈయేడు నుంచి షూ కూడా ఉచితంగా అందిస్తుండగా, ప్రైవేట్ విద్యాసంస్థల్లో చేర్పించే తల్లిదండ్రులకు ఆ భారం తప్పడం లేదు. మరోవైపు వ్యవసాయదారులకు పంటలు సాగు చేసేందుకు పెట్టు బడులు కూడా ఈ జూన్ మాసంలోనే అవసరమవుతుండ డంతో రైతులు కూడా అటు పెట్టుబడులు, ఇటు పిల్లల చదువుల కోసం డబ్బుల కోసం నానా అవస్థలు పడుతున్నారు. మరోవైపు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఏయేటికాయేడు ఆ సంస్థల నిర్వహణ ఖర్చులు పెరుగుతుండడంతో నిర్వహకులు ఫీజులను అదే స్థాయిలో పెంచుతున్నారు. దీనితో సాధారణ ప్రైవేట్ పాఠశాలల నుంచి మొదలుకుని కార్పొరేట్ సంస్థల్లో విద్యార్థుల ఫీజులను ఈయేడు 25 నుంచి 30 శాతం పెంచారని, ఫీజుల భారం మోయలేకపో తున్నామని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నర్సరీ, ఎల్‌కేజీ నుంచి ఏ తరగతి విద్యార్థికైనా రూపాయలు పదివేలకు పైగానే ఫీజులు ఉండగా, తరగతులనుబట్టి కార్పొరేట్ విద్యాసంస్థల్లోనైతే లక్షల్లోనే ఫీజులు, డొనేషన్లను తీసుకుంటు న్నారు. ఓవైపు పెరుగుతున్న నిత్యావసరాలు, కూరగాయల వంటి ధరలు, మరోవైపు పిల్లల చదువులకు అయ్యే ఖర్చులు, ఇంకో వైపు వ్యవసాయానికి అయ్యే ఖర్చులు ఇలా అన్నీ కూడా జూన్ మాసంలో వచ్చిపడుతుండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నియంత్రించే చర్యలు తీసుకో వడంతోపాటు ఫీజుల నియంత్రణపై దృష్టిసారించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు గ్రూప్-1 ప్రిలిమ్స్

సర్వం సిద్ధం చేసిన అధికారులు

- పరీక్షలకు హాజరుకానున్న 18,663 మంది అభ్యర్థులు
- 36 పరీక్షా కేంద్రాల ఏర్పాటు
- 10 గంటల తర్వాత గేట్ల మూసివేత
- పరీక్షలకు 294 అధికారుల నియామకం
- ఎలక్ట్రానిక్, పరికరాలు బంగారు ఆభరణాలు నిషేధం



కరీంనగర్ టౌన్, జూన్ 8: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్-1 పరీక్షకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆదివారం నిర్వహించే ఈ పరీక్షకు 18,663 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. వీరికోసం 36 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసి అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఒక్కో పరీక్షా కేంద్రానికి ఒక డిపార్టుమెంటల్ అధికారితోపాటు ఒక అబ్జర్వర్ చొప్పున మొత్తం 36 మంది డిపార్టుమెంటల్ అధి కారులు, 36 మంది అబ్జర్వర్లను నియమించారు. పరీక్షలను పర్యవేక్షించేందుకు ఏడుగురు రూట్ ఆఫీసర్లను, ఏడుగురు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికా రులను, 208 మందిని ఐడెంటిఫికేషన్ అధికా రులను నియమించారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగే ఈ పరీక్షకు అభ్యర్థులను ఉదయం తొమ్మిది గంటల నుంచే పరీక్షా కేంద్రాలోకి అనుమతిస్తారు. 10 గంటల తర్వాత పరీక్షా కేంద్రం గేట్లను మూసి వేసి ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్ష రాసేందుకు అనుమతించరు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్, ఒక కలర్ ఫొటో, గుర్తింపు కార్డు పరీక్షా కేంద్రానికి తీసుకు వచ్చి ఐడెంటిఫికేషన్ అధికారులకు చూపిస్తేనే లోనికి అనుమతిస్తారు. హాల్ టికెట్‌పై ఉన్న అభ్యర్థి ఫొటో సరిగా కనిపించని పక్షంలో మూడు పాస్‌పోర్టుసైజ్ కలర్ ఫొటోలు తీసుకుని హాల్‌టికెట్‌పై గెజిటెడ్ అధి కారి సంతకం చేయించుకొని తీసుకొని రావాల్సి ఉంటుంది. పరీక్ష రాజేందుకు బ్లాక్ లేదా బ్లూ పెన్‌ను మాత్రమే అనుమతిస్తారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్స్, స్మార్ట్‌వాచ్‌లు, క్యాలి క్యులేటర్లు, వైట్ పేపర్లు, పెన్‌డ్రైవ్, హియరింగ్ సొల్యూషన్స్ వంటి ఎల క్ట్రానిక్స్ గ్యాడ్జెట్స్ అనుమతించరు. అభ్యర్థులు విధిగా చెప్పులు ధరించి రావాలి. షూస్‌తో వస్తే పరీక్షలు రాయ నివ్వరు. బయోమెట్రిక్ వేలి ముద్ర వే యాల్సి ఉండడంతో అభ్యర్థులు వేళ్లపై మెహందీ, ఇతర ప్రింటెడ్ రంగులను ఉంచుకోవద్దని టీజీపీఎస్సీ స్పష్టం చేసింది.

అభ్యర్థులు నిబంధనలను తప్పకుండా పాటించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి



తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ రూపొందించిన నిబంధనలను ప్రతి అభ్యర్థి తప్పకుండా పాటించాలి. పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. ఉదయం 9 గంటల నుంచి పరీక్షా కేంద్రాలకు అనుమతిస్తున్నందున ఆలోగా పరీక్షా కేంద్రాలకు చేరుకుని ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా లోనికి అనుమతించరు. పరీక్ష పూర్తయిన తర్వాత మధ్యాహ్నం 1 గంట వరకు ఎవరినీ బయటకు పంపించరు. ఎవరైనా అభ్యర్థులు మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఉదయం 6 గంటల నుంచి పరీక్ష పూర్తయ్యే వరకు పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలులో ఉంటుంది.

రైతు వేదికల్లో ఆధునిక సౌకర్యాలు

- టీవీ, ఇంటర్నెట్ సదుపాయం
- రైతులకు పలు అంశాలపై శిక్షణ



కొత్తపల్లి రైతు వేదిక భవనం

భగత్‌నగర్, జూన్ 8: రైతు వేదికల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చింది. జిల్లా వ్యాప్తంగా నాలుగు రైతు వేదికల్లో ఈ సౌకర్యాలు కల్పించారు. నియోజక వర్గానికి ఒకటి చొప్పున ఎంపిక చేసిన రైతు వేదికల్లో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వ్హిస్తున్నారు. కరీంనగర్ నియోజక వర్గంలోని కొత్తపల్లి రైతువేదిక, మానకొండూర్‌లో తిమ్మాపూర్, హుజూరాబాద్‌లో హుజూరాబాద్, చొప్పదండిలో గంగాధర రైతు వేదికలను ఎంపిక చేసి వ్యవసా యంపై రైతులకు సాగులో మెళకువలపై శిక్షణ ఇవ్వనున్నారు. రైతు వేదికల్లో ప్రతి మంగళవారం రైతులకు పూర్తి స్థాయిలో శిక్షణ కార్యక్రమాలతో పాటు, సమస్యలు చర్చించేందుకు అధికారులు అందుబాటులో ఉంటుండంతో రైతులకు మేలు చేకూరుతున్నది. కొత్తపల్లి పట్టణంలోని రైతు వేదికలో ఆధునిక హంగులు సమకూరు తున్నాయి. రైతు వేదికలో టీవీతో పాటు, ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులోకి రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అనుభవజ్ఞులైన శాస్త్రవేత్తలు నేరుగా రైతులతో మాట్లాడి అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించే వెసులు బాటు దక్కింది. రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడేందుకు టీవీ, ఇంటర్నెట్ సౌకర్యంతో పాటు, రైతులు కూర్చునేందుకు కుర్చీలు, మైక్ సెట్, తదితర సదుపాయాలను అందుబాటులోకి తీసుకు వచ్చారు. జిల్లా స్థాయిలోని వ్యవసాయ అధికారులు రైతులతో సమావేశం అయ్యేం దుకు వినియోగించుకుంటుండంతో రైతులకు ఎంతో ఉపయోగ కరంగా మారాయి.

● రైతుల సమస్యలకు పరిష్కారం

రైతు వేదికలను ఆధునిక విజ్ఞాన కేంద్రాలుగా మార్చడంతో రైతుల సమస్యలకు రైతు వేదికల్లోనే పరిష్కారాలు లభిస్తున్నాయి. ఆధునిక వ్యవసాయం, విత్తనాలు, యాజమాన్య పద్ధతులు, సాగు విధానంపై మెలుకువలు రైతులు నేరుగా శాస్త్రవేత్తలతు, అధికారులతో సంప్రదించి అప్పటికప్పుడు తమకు వచ్చిన సమస్యలను పరిష్కరించు కుంటు న్నారు. మొత్తానికి రైతు వేదికలో ఆధునిక పరికరాలను అమర్చడంతో రైతులకు రైతు వేదికలు విజ్ఞాన కేంద్రాలుగా ఉపయోగపడుతున్నాయి.

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

భగత్‌నగర్, జూన్ 8: మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని, రాజ్యాంగాన్ని రక్షించుకుందామని సీపీఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవరెడ్డి అన్నారు. శనివారం నగరంలోని ముకుందలాల్ మిశ్రాభవన్‌లో సీపీఎం జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాదం రోజు రోజుకు పెరిగిపోతుంద న్నారు. కులాల మధ్య, మతాల మధ్య అసమానతలు సృష్టిస్తూ బీజేపీ రాజకీయంగా లబ్ధిపొందాలని ప్రయత్నిస్తోందన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ఆ పార్టీకి మ్యాజిక్ ఫిగర్ రాలేదన్నారు. ఎన్నికల ముందు 400 సీట్లు సాధించి రాజ్యాంగాన్ని మారుస్తామని రిజర్వేషన్లను సవరిస్తామని చెప్పిన మాటలను ప్రజలు తిరస్కరించి 241 సీట్లకే పరిమితం చేశారన్నారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వర్ద వెంకటరెడ్డి, గీట్ల ముకుందరెడ్డి, గుడికందుల సత్యం, యు శ్రీనివాస్, సుంకరి సంపత్, శీలం అశోక్, జి రాజేశం, నరేష్ పటేల్, కొప్పుల శంకర్, వడ్ల రాజు, కోనేటి నాగమణి, ఎంఎస్ లత, గజ్జల శ్రీకాంత్, తిప్పారపు సురేష్ పాల్గొన్నారు.

ముగిసిన దోస్త్ తొలి విడత సీట్ల కేటాయింపు

గణేశ్‌నగర్, జూన్ 8: శాతవాహన విశ్వవిద్యాలయంలో దోస్త్ తొలి విడత సీట్ల కేటాయింపు ముగిసిందని ఎస్‌యూ దోస్త్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ సూరపల్లి సూజాత తెలిపారు. తొలివిడత సీట్లలో ఉన్నత విద్యా మండలి శాతవాహన యూనివర్సిటీ పరిధిలో మొత్తం 7,016 సీట్లను కేటాయించిందని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో మొత్తం ఖాళీల సంఖ్య 5,520కు 402 సీట్లను విద్యార్థులకు కేటాయించామన్నారు. రెండు ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళా శాలలో 2,700 సీట్లకు 1,762 సీట్లు కేటాయించామన్నారు. ప్రైవేటు కళా శాలలో 34,980 సీట్లకు గాను 4,852 సీట్లు భర్తీ అయ్యాయన్నారు. తొలి విడతలో సీట్లు పొందిన విద్యార్థులు 12వ తేదీలోపు ఆన్‌లైన్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసి సీట్ రిజర్వ్ చేసుకోవాలన్నారు. లేకపోతే సీటు రిజిస్ట్రేషన్ రద్దు అవుతుందని రెండో విడత రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- సర్వశిక్ష అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ అశోక్‌రెడ్డి

మానకొండూర్, జూన్ 8: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని సర్వశిక్ష అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ అశోక్‌రెడ్డి అన్నారు. మండలంలోని అన్నారం ఉన్నత పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. మధ్యాహ్న భోజనం, ఉచిత దుస్తులు, ఉచిత పాఠ్యపుస్తకాలను అందజేస్తుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యనందిస్తుందన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో కో ఆర్డినేటర్ ఆంజనేయులు, ఎంఈవో మధుసుదనాచారి, ప్రధానోపాధ్యాయుడు సుదర్శనం పాల్గొన్నారు.



చేపల మార్కెట్లలో సందడి

- మృగశిర తొలి రోజు జోరుగా అమ్మకాలు
- 15 రోజుల పాటు కొనుగోళ్లు

కరీంనగర్ కల్చరల్, జూన్ 8: మృగశిర కార్తి తొలిరోజు శనివారం చేపల మార్కెట్‌లో సందడి నెలకొంది. చేప మందుతోపాటు ఈ కార్తిలో చేపలు తినాలనే ఆనవాయితీ ఉండటంతో చేపల మార్కెట్లు జనాలతో కళకళలాడాయి. బైపాస్ రోడ్, నగర శివారు ప్రాంతాల్లో అమ్మకాలు జోరుగా సాగాయి. గ్రామీణ ప్రాంత మత్స్యకారులు చేపలు పట్టి గ్రామాల్లో, నగరంలో తిరుగుతూ అమ్మారు. ఉదయం 6 గంటల నుంచే మార్కెట్లో రద్దీ నెలకొనగా మధ్యాహ్నం 1 గంట వరకు, తిరిగి సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అమ్మకాలు కొనసాగాయి. ధరలు చుక్కలను చూపినా వినియోగదారులు ఎగబడి మరీ కొన్నారు. సాధారణ రోజుల కంటే ధరలు రెట్టింపయ్యాయి. శనివారం అంగడి, ప్రధాన కూరగాయలమార్కెట్, రైతు బజార్, రాంనగర్ ఫిష్ మార్కెట్లలో జనం సందడి కనిపించింది. మృగశిర కార్తి సందర్భంగా శనివారం కరీంనగర్ టవర్ క్లాక్ వద్ద అందజేసిన చేప మందుకు స్పందన లభించింది. ఉదయం 7 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు 101 వన మూలికలతో తయారు చేసిన చేప మందును కామారపు నరహరిస్వామి, కామారపు విశ్వనాథం బృందం అందించారు. ఈ మందు ఆదివారం కూడా అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



చేపల మార్కెట్లో కొనుగోలుదారులు

లోక్ అదాలత్‌ల ద్వారా
కేసుల సత్వర పరిష్కారం



మాట్లాడుతున్న మొదటి అదనపు జిల్లా జడ్జి డి వెంకటేష్

కరీంనగర్ లీగల్, జూన్ 8: లోక్ అదాలత్‌ల ద్వారా రాజీ చేయదగిన క్రిమినల్, సివిల్ కేసుల్లో ఇరుపార్టీల వారు వారిపై కేసులను రాజీ ద్వారా పరిష్కరిం చుకుని సత్వర న్యాయం పొందవచ్చని కరీంనగర్ మొదటి అదనపు జిల్లా జడ్జి డి వెంకటేష్ అన్నారు. జిల్లా కోర్టు ఆవరణలోని మీడి యేషన్ సెంటర్లో శనివారం ఏర్పాటు చేసిన జాతీయ లోక్ అదాలత్ ప్రారంభ కార్య క్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అనవసరపు తగాదాలతో వేసుకున్న చిన్న చిన్న కేసులు, కుటుంబ తగాదాల కేసులను రాజీ ద్వారా పరిష్కరించుకుంటే డబ్బు, సమయం వృథా అవవన్నారు. ఇరు పార్టీల మధ్య సంతోషకర వాతావరణం ఏర్పడుతుందని తెలిపారు. గతంలో గ్రామాల్లోచిన్న చిన్న తగాదాలు, కుటుంబ గొడవలను అక్కడి పెద్దమనుషులు పరిష్కరించే వారని, ఇప్పుడు ఆ స్థానంలో లోక్ ఆదాలత్‌లు వచ్చాయని తెలిపారు. ప్రతి మండల, జిల్లా కేంద్రాల్లో న్యాయ సేవాధికార సంస్థలు ఉంటాయని, వాటిని ఆశ్రయించి ఉచితంగా న్యాయ సహాయం, సలహాలు పొందవచ్చన్నారు. అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ లోక్ అదాలత్ లో రాజీ చేయదగిన క్రిమినల్ కేసులను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి వెంకటేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్‌ల గురించి వివరించారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ రాజ్‌కుమార్ లోక్ అదాలత్‌లకు బార్ అసోసియేషన్ పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం న్యాయమూర్తులు లోక్ అదాలత్ లు నిర్వహించి కేసులు పరిష్కరించారు. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి నీరజ, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి శ్రీలేఖ, మెజిస్ట్రేట్లు, ఏసీపీ విజయ్ కుమార్, అడిషనల్ పీపీ గౌరు రాజిరెడ్డి , ఏజీపీ మంచికట్ల రాజేశం, పోలీస్ సిబ్బంది, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

● లోక్ అదాలత్‌లో 1,605 కేసులు పరిష్కారం.

జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టుల్లో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ ఆదాలత్‌లో రాజీ చేయదగిన 1,650 కేసులు పరిష్కరించినట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వెంకటేష్ తెలిపారు. వీటిలో 1,588 క్రిమినల్ కేసులు, మూడు సివిల్ కేసులు, 14 మోటారు ప్రమాద పరిహారం కేసులు ఉన్నాయన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

సైదాపూర్, జూన్ 8: పురుగుల మందు తాగిన సైదాపూర్ మండలంలోని వెన్నంపల్లి గ్రామా నికి చెందిన కస్తూరి బ్రహ్మచారి(75) అనే వృద్ధుడు శనివారం చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బ్రహ్మచారికి ముగ్గురు కూతు ళ్లు, కుమారుడు ఉన్నారు. ఏడు ఏళ్ల క్రితం కొడుకు చనిపోయాడు. అప్పటినుంచి బ్రహ్మచారి మద్యానికి బానిసయ్యాడు. మనస్తాపంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం పురుగుల మందు తాగాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు వరంగల్ ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. బ్రహ్మచారి కూతురు మంజుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై జన్ను ఆరోగ్యం తెలిపారు

వ్యవసాయ బావిలో పడి దినసరి కూలీ మృతి

సైదాపూర్, జూన్ 8: మండలంలోని గుజ్జులపల్లి గ్రామ శివారులో వ్యవసాయ బావికి గాజులు పోస్తుండగా హుజూరాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన మెట్టు మొగిళి(45) అనే దినసరి కూలీ ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మొగిళి బావికి గాజులు పోసేందుకు రోజు కూలీ పనికి వస్తుండేవాడు. అదే క్రమంలో శనివారం గాజు పోస్తుండగా బావిలో పడిపోయాడు. స్థానికులు, తోటి కూలీలు బావిలో నుంచి మొగిళిని బయటకు తీసి చూడగా మృతి చెందాడు. దీనిపై ఎస్సై జన్ను ఆరోగ్యంను వివరణ కోరగా తమకు సమాచారం లేదని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు చేస్తే దర్యాప్తు చేస్తామని తెలిపారు.

సినిమా వార్తల కోసం www.andhrajyothy.comను క్లిక్ చేయండి

ఇద్దరిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

కొడిమ్యాల, జూన్ 8: మండలంలోని తురుకకాశీనగర్ గ్రామ శివారులోని రైల్వేగేట్ సమీపంలో శుక్రవారం రాత్రి మంగపేటకు చెందిన నల్ల పవన్, నల్ల సాగర్‌లపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయపరిచినట్లు బాధితుడు పవన్ ఫిర్యాదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ అర్షరాజు తెలిపారు. మంగపేటకు చెందిన ఇద్దరు వ్యక్తులు గంగాధర వైపు నుంచి మంగపేటకు వెళ్తుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు రాడ్లతో కొట్టగా గాయాలైనట్లు బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

సుందిళ్ల బ్యారేజీని సందర్శించిన జస్టిస్ చంద్రఘోష్


బ్యారేజీ పనులను పరిశీలిస్తున్న జస్టిస్ పినాకి చంద్రఘోష్

మంథనిరూరల్, జూన్ 8: కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండలం సుందిళ్ల వద్ద నిర్మించిన పార్వతి బ్యారేజీని జస్టిస్ పినాకి చంద్రఘోష్ శనివారం సందర్శించారు. అక్కడ జరుగుతున్న మరమ్మతు పనులను పరిశీలించారు. గతంలో జరిగిన పనులకు, ప్రస్తుతం జరుగుతున్న పనులకు సంబంధించి ఈనెల 10వ తేదీ వరకు నివేదిక ఇవ్వాలని ఆయన నీటి పారుదల శాఖాధికారులను ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన అక్రమాలను గుర్తించేందుకు సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పినాకి చంద్రఘోష్ చైర్మన్‌గా విచారణ కమిషన్‌ను ప్రభుత్వం నియమించింది. శుక్రవారం మేడిగడ్డ, అన్నారం బ్యారేజీలను పరిశీలించిన జస్టిస్ చంద్రఘోష్ కమిషన్ బృం దం శనివారం ఉదయం సుందిళ్ల బ్యారేజీ వద్దకు చేరుకుని పైనుంచి మొత్తం పరిశీలించి కింద పనులు జరుగుతున్న చోటికి వెళ్లి పరిశీలించారు. నిర్మాణంలో ఉన్న లోపాలను ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. బ్యారేజీ నిర్మాణ నమూనాలను పరిశీలించారు. నిర్మాణాన్ని అడుగడుగునా క్షుణ్ణంగా పరిశీలించి గతంలో జరిగిన లోపాలు ఉన్న వాటికి, ప్రస్తుతం జరుగుతున్న మరమ్మతు పనులకు సంబంధించి ఈనెల 10వ తేదీ నాటికి నివేదిక సమర్పిం చాలని అధికారులను ఆదేశించారు. బ్యారేజీ సందర్శనకు ముందు రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో ఉన్న అతి ప్రాచీనమైన లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జస్టిస్ చంద్రఘోష్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంటన ప్రిన్సిపల్ సెక్రెటరీ వెంట ప్రశాంత్‌జీవన్ నవయుగ డైరెక్టర్ రమేశ్, జీఎం మాధవ్, ఈఎన్‌సీ ఓఅం డ్ఎం నాగేందర్, రామగుండం సీఈ సుధాకర్‌రెడ్డి, ఎస్ఈ కరుణాకర్ తదితరులు ఉన్నారు.

నరసింహుడి సన్నిధిలో భక్తుల రద్దీ


స్వామి వారిని దర్శించుకుంటున్న భక్తులు

ధర్మపురి, జూన్ 8: ధర్మపురి క్షేత్రంలోని శ్రీలక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో భక్తుల రద్దీ పెరిగింది. సెలవురోజులు కావటం వల్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి, అనుబంధ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం వరకు వరకు క్షేత్రానికి భారీగా భక్తులు తరలి వచ్చారు. గోదావరి నదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. నవ దంపతులు గోదావరి పౌరోహితులచే సంకల్పాది పూజలు చేయించుకున్నారు. అక్కడి నుంచి భక్తులు నేరుగా శ్రీ లక్ష్మీ నృసింహస్వామి, అనుబంధ ఆలయాలకు చేరుకున్నారు. స్వామి దర్శనం కోసం గంటల తరబడి క్యూలైన్‌లో నిలబడి ఆలయాల్లోకి ప్రవేశించారు. భక్తులు వివిధ రకాల పూజల టిక్కెట్లు కొనుగోలు చేశారు. అభిషేకాది పూజలు, కుంకుమ అర్చనలు, నిత్య కల్యాణం పూజలు చేయించారు. యమధర్మరాజు ఆలయం వద్ద భక్తులు గండ దీపంలో నూనె పోసి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. కుబే రుడిని దర్శనం చేసుకున్నారు. అందంగా పూలతో స్వామి వారలను అలంకరణ చేశారు. ఆలయ వేద పండితులు బొజ్జ రమేష్‌శర్మ, సామవేద పండితులు ముత్యాలశర్మ మంత్రోచ్ఛరణల మధ్య అర్చ కులు నిత్య పూజలు అభిషేకాది కార్యక్రమాలు నిర్వహించారు.

మహిళ ఆత్మహత్య


రాజవ్వ(ఫైల్)

కోనరావుపేట, జూన్ 8: కోనరావుపేట మండలం మందలపల్లె గ్రామానికి చెందిన అవురం రాజవ్వ(55) ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన అవురం రాజవ్వ కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతోంది. కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చూపించారు. వైద్యుల సూచనల మేరకు ఐదేళ్లుగా మందులు వాడుతోంది. ఆరోగ్యం కుదుటపడకపోవడంతో మనోవేదన గురై శుక్రవారం రాత్రి కుటుంబసభ్యులు నిద్రిస్తున్న సమయంలో ఇంటి ముందు ఉన్న చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది.

విద్యుదాఘాతంతో ఒకరి మృతి

గన్నేరువరం, జూన్ 8: మండలంలోని ఖాసింపేట గ్రామానికి చెందిన జక్కనపెల్లి రాయమల్లు(42) అనే వ్యక్తి విద్యుదాఘాతంతో శనివారం మృతి చెందాడు. ఎస్ఐ తాండ్ర నరేష్ తెలిపిన వివరాల ప్రకారం.. రాయమలు గ్రామంలోని తన సోదరి రామంచ సత్తవ్వ నిర్మిస్తున్న నూతన గృహంలో ఫ్లోరింగ్ పనులను నిర్వహిస్తున్నాడు. ఆ సమయంలో మోటార్ వైర్ పెట్టే క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. బంధువులు ఆస్పత్రికి తరలించే లోపు మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బంగారు నగలు కడిగి ఇస్తామని మోసం

- ఇద్దరికి గ్రామస్థుల దేహశుద్ధి

కోనరావుపేట, జూన్ 8: బంగారు ఆభరణాలను కడిగి ఇస్తామని మోసం చేయడానికి ప్రయత్నించిన ఇద్దరిని పట్టుకున్న గ్రామస్థులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. కోనరావుపేట మండలం మలకపేట గ్రామంలోని కట్ల మల్లవ్వ ఇంటికి వెళ్లిన ఇద్దరు బంగారు గొలుసులను కడిగి ఇస్తామని చెప్పారు. దీంతో మల్లవ్వ బంగారు గొలుసును వారికి ఇచ్చింది. వారి వద్ద ఉన్న కెమికల్ పూయడంతో బంగారు గొలుసు నల్లబడింది. మల్లవ్వకు మత్తుమందు పెట్టే ప్రయత్నం చేయగా కేకలు వేసింది. గ్రామస్థులు ఇద్దరిని పట్టుకొని దేహశుద్ధి చేశారు. గ్రామపంచాయతీ వద్ద బంధించి కోనరావుపేట పోలీసులకు అప్పగించారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

మెట్‌పల్లి రూరల్, జూన్, 8: ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మం డలంలోని ఆత్మనగర్ గ్రామం నుంచి తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు రెవెన్యూ అధికారి ఉమేశ్ తెలిపారు. శనివారం ఆత్మనగర్ గ్రామ శివారులోని వాగు నుంచి అక్రమంగా మెట్‌పల్లికి తరలిస్తున్నట్లు సమాచారం మేరకు పట్టుకున్నట్లు తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్లను మెట్‌పల్లి పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. అదే విధంగా మల్లాపూర్ మండలం నుంచి అక్రమంగా మెట్‌పల్లికి తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లోని వాగుల నుంచి అక్రమంగా ఇసుక తర లింపు, నిల్వ చేసిన, చెరువల నుంచి మట్టిని తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కనకదుర్గ చిట్ ఫండ్ చైర్మన్ అరెస్టు

కరీంనగర్ క్రైం, జూన్ 8: గడువు ముగిసినప్పటికీ చిట్ డబ్బులు మొత్తం చెల్లించక పోగా, చిట్ సభ్యురాలును బెదిరింపులకు గురిచేసిన కనకదుర్గ చిట్‌ఫండ్స్ చైర్మన్ రాగిడి తిరుపతిరెడ్డి, అతడి అనుచరుడు రాజులపై కేసు నమోదు చేసి, అరెస్టు చేశామని కరీంనగర్ రెండో టాణా సీఐ విజయకుమార్ తెలిపారు. సీఐ వివరాల ప్రకారం.. రాజన్న సిరిసిల్ల జిల్లా గీతానగర్‌కు చెందిన ప్రస్తుతం కరీంనగర్ సుభాష్‌నగర్‌లో నివాసముంటున్న గడ్డం జమున అనే మహిళ కరీంనగర్‌లోని ఐబీ చౌరస్తాలోని కనకదుర్గ ప్రయివేట్ చిట్ ఫండ్‌లో 3 లక్షల రూపాయల చిట్‌లో సభ్యురాలిగా చేరింది. ఆ చిట్‌కి సంబంధించిన పూర్తి మొత్తం చెల్లించింది. గడువు ముగిసిన అనంతరం తనకు రావాల్సిన డబ్బులు అడిగింది. హనుమకొండ జిల్లా గోపాలాపూర్‌కు చెందిన రాగిడి తిరుపతయ్య అలియాస్ తిరుపతిరెడ్డి, అతడి అనుచరుడైన రాజులు రెండు ఖాళీ బ్యాంకు చెక్‌లు అందచేశారు. ఆ ఖాతాల్లో డబ్బులు లేక బ్యాంకుల్లో ఆ చెక్‌లు బౌన్స్ అయ్యాయి. ఈ విషయం బాధితురాలు జమున చిట్ ఫండ్ చైర్మన్ తిరుపతిరెడ్డికి చెప్పగా డబ్బులు ఇవ్వడం కుదరదని చెప్పడమేగాక మరోసారి అడిగితే చంపేస్తామని బెదిరింపులకు గురిచేశారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన సీఐ విజయ్ కుమార్ విచారణ అనంతరం చిట్ ఫండ్ చైర్మన్‌రాగిడి తిరుపతిరెడ్డిపై తెలంగాణ ప్రొటెక్షన్ ఆఫ్ డిపాజిటర్స్ ఆఫ్ ఫైనాన్సియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ సెక్షన్ 5 ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. నిందితుడికి రిమాండ్ విధించగా జైలుకు తరలించామని సీఐ తెలిపారు.

చిన్నారి మృతదేహానికి పోస్టుమార్టం

ఎల్లారెడ్డిపేట, జూన్ 8: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఈ నెల 3న నాలుగు నెలల చిన్నారి బుర్క అన్విశ్రీ జ్వరంతో మృతి చెందింది. తమ కూతురు మరణంపై అనుమానాలున్నాయని పేర్కొంటూ ఈ నెల 8న చిన్నారి తల్లి కైరుబి అలియాస్ ఇషిత స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఖననం చేసిన మృతదేహాన్ని శనివారం బయటకు తీసిన వైద్యాధికారులు పోస్టుమార్టం చేశారు. ఎల్లారెడ్డి పేట మండల కేంద్రానికి చెందిన కైరుబి అదే గ్రామానికి చెందిన బుర్క రాకేశ్‌ను ప్రేమ వివాహం చేసుకున్నారు. రెండో సంతానమైన నాలుగు నెలల అన్విశ్రీకి గత నెల 29న స్థానిక ప్రభుత్వ ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య సిబ్బంది వ్యాక్సిన్ వేశారు. అదే రోజు చిన్నారికి జ్వరం వచ్చింది. మందులను వేసినా తగ్గలేదు. ఈ నెల 1న వాంతులు, విరేచనాలు అధికమయ్యాయి. చిన్నారిని తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్య సిబ్బంది అందించిన మందులను వాడినా నయం కాలేదు. పరిస్థితి విషమించడంతో ఈ నెల 3న మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరీక్షించిన వైద్యులు పాప అప్పటికే మృతి చెందిందని వెల్లడించారు. చిన్నారి మృతదేహాన్ని స్థానిక గిద్దె చెరువు సమీపంలోని శ్మశాన వాటికలో ఖననం చేశారు. తమ కూతురు మరణానికి గల కారణాలను తెలుసుకోవాలని, చర్యలు తీసుకోవాలని చిన్నారి తల్లి కైరుబి అలియాస్ ఇషిత పోలీస్ స్టేషన్‌లో శనివారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఖననం చేసిన చిన్నారి మృతదేహానికి బయటకు తీసి సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రి ప్రత్యేక వైద్యాధికారుల బృందం శ్మశాన వాటికలో పోస్టుమార్టం నిర్వహించింది. ఆర్ఐ సంతోష్ సమక్షంలో పంచనామా నిర్వహించామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రమాకాంత్ తెలిపారు.

పోలీస్ జాగిలం మృతి


జాగిలంకు నివాళులు అర్పిస్తున్న ఎస్పీ , పోలీసులు

తంగళ్లపల్లి, జూన్ 8: ఎన్నో ఏళ్లుగా పోలీస్ సేవలు అందించిన జాగిలం రాజా అనారోగ్యంతో శనివారం మృతిచెందింది. తంగళ్లపల్లి మండలం తాడూర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌ను సందర్శించి జాగిలం మృతదేహం వద్ద జిల్లా ఎస్పీ అఖిల్‌మహాజన్ పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జాగి లం జిల్లాలో అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గత 14 సంవ్సతరాల నుంచి జిల్లాలో వీవీఐపీ, వీఐపీలు సందర్శించినపుడు స్నీపర్స్, బాంబులు, మందుపాతరలు గుర్తించడంలో చాకచక్యంగా వ్యవహరించి విధులు నిర్వహించిందని కొనియాడారు. 2010 సంవత్సరంలో తన హ్యాండ్లర్ మల్లేశంతో పాటు 8 నెలల పాటు ఐఐటీఏ మోయినాబాద్ నందు బేసిక్ ట్రేయినింగ్ పూర్తి చేసుకోని జిల్లాలో 14 సంవత్సరాలుగా సేవలు అందించిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఆర్ఐలు యాదగిరి, మధుకర్, రమేష్, రాజా హ్యాండ్లర్ మల్లేశం, డాగ్‌స్క్వాడ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఇంటికి నిప్పు


మంటలు అంటుకున్న ఇల్లు

తంగళ్లపల్లి, జూన్ 8: మద్యం మత్తులో భార్యతో గొడవపడిన భర్త ఇల్లు తగులబెట్టిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం పద్మనగర్‌లో శనివారం చోటు చేసుకుంది. తంగళ్లపల్లి మండలం పద్మనగర్‌కు చెందిన ముడారి బాలపోచయ్య మద్యానికి బానిసై నిత్యం భార్యతో గొడవపడేవాడు. శనివారం సాయంత్రం మద్యం తాగి ఇంటికి చేరుకున్న బాలపోచయ్య అతడి భార్య రాజేశ్వరితో గొడవకు దిగాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం తలెత్తింది. మద్యం మత్తులో ఉన్న బాలపోచయ్య కోపోద్రిక్తుడై రాజేశ్వరి ఒంటిపై, అలాగే ఇంట్లో వస్తువులతోపాటు తనపై కిరోసిన్ పోసుకొని నిప్పుపెట్టే ప్రయత్నం చేశాడు. రాజేశ్వరి ఇంటి నుంచి బయటకు పరుగెత్తింది. ఆమె బయటకు వెళ్లడం తో ఆగ్రహంతో బయటికి వచ్చి ఇంటికి నిప్పు పెట్టాడు. మంటలు ఉవ్వెతున ఎగిసిపడడంతో స్థానికులు పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. బాల పోచయ్యను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు.

కొండగట్టులో భక్తుల సందడి


ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

మల్యాల, జూన్ 8: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిదానం శనివారం భక్తులతో సందడిగా మారింది. పాఠశాలల వేసవి సెలవులు ముగుస్తుండడం, వ్యవసాయ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో వేలాదిగా భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటున్నారు. ఆలయంలో భక్తులు అభిషేకాలు, వ్రతాలు నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు.

● **జనసేన నాయకుల పూజలు..**

ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఎన్నికలలో జనసేన ఘన విజయం సాధించడం, పిఠాపురం నుంచి పవన్‌కల్యాణ్ గెలుపొందడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా జనసేన పార్టీ నాయకులు కొండగట్టు అంజన్నను దర్శించుకొని పూజలు చేశారు.. అంజన్న ఆశీస్సులతో విజయం సాధించామని తెలిపారు. కార్యక్రమంలో జనార్దన్, ఉదయ్‌కుమార్‌రెడ్డి, అజయ్, రామారావు, గణేశ్, వెంకటేష్, జగదీశ్వర్ పాల్గొన్నారు.

పాముకాటుతో బాలుడి మృతి

మల్లాపూర్, జూన్ 8: మల్లాపూర్ మండల కేంద్రంలో పాము కాటుతో మోతె జ్ఞానేశ్వర్(15)అనే బాలుడు మృతి చెందినట్లు శనివారం గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..మోతె జ్ఞానేశ్వర్ చిన్నతనంలో తల్లిదండ్రిని కోల్పోయాడు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ట్రస్టులో విద్యనభ్యసిస్తున్నాడు. వేసవి సెలవులు రావడంతో మల్లాపూర్‌లోని అమ్మమ్మ వద్దకు వచ్చాడు. శుక్రవారం ఇంటి ముందు ఆడుకుంటున్న సమయం లో పాము కాటు వేసింది. ఆలస్యంగా గమనించిన కుటుంబ సభ్యులు ఆసపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు.

నీట్‌లో సెయింట్ జార్జ్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న సెయింట్ జార్జ్ చైర్మన్ పాతిమారెడ్డి

భగత్‌నగర్, జూన్ 8: నగరంలోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సిబిఎస్ఈ) విద్యార్థులు నీట్ పరీక్షలో ప్రతిభ చాటారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సెయింట్ జార్జ్ (సిబిఎస్ఈ) విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి పాతిమారెడ్డి విద్యార్థులను అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల, తల్లిదండ్రుల తోడ్పాటు, అధ్యాపక బృందం కృషితో నీట్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించామన్నారు. నీట్ ఫలితాల్లో పాఠశాల విద్యార్థులు ఎ జయంత్ (479), డి అపూర్వ (544), ఎ రుచిత (589), జి చంద్రవేణు (483) మార్కులు సాధించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎ భార్గవ్, వి నిరంజన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

తైక్వాండో బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

కరీంనగర్ స్పోర్ట్స్, జూన్ 8: నగరంలోని ఓవెల్ పాఠశాలలో తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను నిర్వహించారు. శనివారం నిర్వహించిన ఈ పరీక్షల్లో 50 మంది బాలబాలికలు పాల్గొని ప్రతిభను కనబరిచి పలు రకాల బెల్టులను కైవసం చేసుకున్నారు. పరీక్ష అధికారిగా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి జిసంతోష్ హాజరయ్యారు. ఈసందర్భంగా పాఠశాల హెచ్‌ఎం తిరుపతిరెడ్డి పాల్గొని విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బెల్టులను అందించి మాట్లాడారు. నేటి సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలకు ఆత్మరక్షణ విద్య ఎంతో అవసరమని అన్నారు.

యుద్ధ విద్యల ద్వారా విద్యార్థులు ధైర్యంతో ముందుకు సాగుతారని అన్నారు. ఈకార్యక్రమంలో తైక్వాండో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎస్.సంతోష్, ఉపాధ్యక్షుడు పెండ్లి రాజేందర్, పెద్దపల్లి జిల్లా కార్యదర్శి నేఫూరి సతీష్‌కుమార్, కోచ్‌లు సోయబ్, రమ్య కిరణ్, కరుణాకర్, శ్రీనిధి తదితరులు పాల్గొన్నారు.

కళలపై ఆసక్తి పెంచుకోవాలి



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

కరీంనగర్ కల్చరల్, జూన్ 8: చిన్నారులు కళలపై ఆసక్తి పెంచుకోవాలని ఆర్‌డీఓ మహేశ్వర్ సూచించారు. నగరంలోని ఫిలిభవన్‌లో శనివారం రాత్రి మంకమ్మతోటకు చెందిన రెయిన్‌స్టార్ డ్యాన్స్ అకాడమీ 24వ వార్షికోత్సవం ఫిలిభవన్‌లో ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా ఆర్‌డీఓ మహేశ్వర్ హాజరై జ్యోతి ప్రకాశనం చేసి మాట్లాడారు. చిన్నారులు ఆసక్తి గల కళలను నేర్చుకొని బావి జీవితంలో అత్యున్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. చదువుతో పాటు బాలలను కళలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. 24 సంవత్సరాలుగా విద్యార్థులను కళా రంగంలో తీర్చిదిద్దుతున్న అకాడమీ ఫౌండర్, డ్యాన్సర్ దర్శనాల రామకృష్ణను అభినందించారు. అనంతరం, అంతకు ముందు విద్యార్థుల ప్రదర్శించిన వివిధ విభాగాలకు చెందిన నృత్యాలు, పాటలు ఎంతగానో అలరించాయి. కార్యక్రమంలో అతిథులుగా డాక్టర్లు ఆకుల శైలజ, యుస్‌ఫ్‌మణి, దేవ శ్రీనివాస్, అనుముల దయాకర్‌తో పాటు సముద్రాల జనార్ధనరావు, జీవన్ ఆనంద్, మిలీనియం శ్రీనివాస్, రామకృష్ణ, సంగెం రాధాకృష్ణ, అకాడమీ ఫౌండర్, డ్యాన్సర్ దర్శనాల రామకృష్ణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షలపై అవగాహన

గణేశ్‌నగర్, జూన్ 8: గ్రూప్ వన్ ప్రిలిమినరీ పరీక్షకు హాజరు కావొతున్న ఎస్సీ స్టడీ సర్కిల్ విద్యార్థులకు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.నాగార్జున, జిల్లా యూత్ ఆఫీసర్ రాంబాబు పరీక్ష కేంద్రంలో పాటించాల్సిన మెళకువలు, సమయపాలన గురించి తెలియజేశారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు నివృత్తి చేశారు. కార్యక్రమంలో స్టడీ సర్కిల్ డైరెక్టర్ బంద శ్రీనివాస్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగారిక టౌన్‌షిప్‌లో మౌలిక వసతులు కల్పించాలి



మాట్లాడుతున్న అంగారిక టౌన్‌షిప్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

తిమ్మాపూర్, జూన్ 8: అంగారిక టౌన్‌షిప్‌లో మౌలిక వసతులను కల్పించాలని ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేశారు. మండలంలోని రామకృష్ణకాలనీలో గల అంగారిక టౌన్‌షిప్‌లో శనివారం అసోసియేషన్ సభ్యుల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రెండేళ్ల క్రితం ప్రభుత్వం వేలం ద్వారా సుమారు 819 ప్లాట్లు విక్రయించిందన్నారు. వేలం సందర్భంగా రోడ్లు, డ్రైయినేజీ, విద్యుత్, నీటి వసతి కల్పిస్తామని అధికారులు హామీ ఇచ్చారని చెప్పారు. కాగా ఇప్పటి వరకు కేవలం కొంత వరకు విద్యుత్ సౌకర్యం కల్పించడం తప్ప ఇతర సౌకర్యాలు ఏమీ కల్పించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో అసోసి యేషన్ అధ్యక్షుడు రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు టి మోహన్‌రెడ్డి, కార్యదర్శి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి వి నర్సింహారెడ్డి, కోశాధికారి మల్లారెడ్డి, సలహాదారులు లక్ష్మణమూర్తి, రాకేష్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాపర్ వైరు చోరీ

జమ్మికుంట, జూన్ 8: జమ్మికుంట మండలం సైదాబాద్ గ్రామంలో శనివారం గుర్తు తెలియని వ్యక్తులు మూడు 25కేవీ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ వైరు ను ఎత్తికెళ్లారు. పట్టణంలోని గణేశ్‌నగర్‌కు చెందిన టీజీఎన్‌పీ డీసీఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఒదెల రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పట్టణ సీఐ వరంగంటి రవి తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

జమ్మికుంట రూరల్, జూన్ 8: మండలంలోని శంభునిపల్లిలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను శనివారం పోలీసులు పట్టుకున్నారు. ట్రాక్టర్ యజమాని, డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ రవి తెలిపారు.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు

జమ్మికుంట రూరల్, జూన్ 8: జమ్మికుంట-హుజూరాబాద్ రోడ్డులో పొలాల మధ్య నుంచి విద్యుత్ వైర్లు కిందకు వేలాడు తూ ప్రమాదకరంగా మారా యి. విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం వాటిని సరిచేయడం లేదు. ప్రధాన రహదారిపై ఉన్న శ్రీలయ్యన్నస్వామి ఆలయం సమీపంలోని ప్రధాన రహ దారిపై ఉన్న 33కేవీ ట్రాన్స్‌ఫార్మర్ ఇన్సూలేటర్లు ట్రాన్స్‌కో అధికా రులు కర్రలను సపోర్ట్‌గా పెట్టా రు. ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ ట్రాన్స్‌కో అధికారులు మాత్రం నిర్లక్ష్యం వీడడం లేదు. విద్యుత్‌శాఖ అధికారులు స్పందించి మరమ్మతులు చేప ట్టాలని స్థానికులు కోరుతున్నారు.


వేలాడుతున్న విద్యుత్ వైర్లు

ఎల్ఎల్‌బీ పరీక్షలపై విచారణ చేపట్టాలి



మాట్లాడుతున్న యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సంద గణేశ్

గణేశ్‌నగర్, జూన్ 8: శాతవాహన యూనివర్సిటీ పరిధిలో జరుగుతున్న ఎల్ఎల్‌బీ పరీక్షలపై పూర్తి స్థాయి విచారణ జరిపి విద్యార్థులకు న్యాయం చేయాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ)జిల్లా అధ్యక్షుడు సంద గణేష్ యూని వర్సిటీ అధికారులను కోరారు. పరీక్షల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనివర్సిటీ అధికారులు పరీక్షలు సరిగా నిర్వహించకపోవడం వలన అనేక మంది విద్యార్థులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శాతవాహన యూనివర్సిటీ అనేక అవినీతి, అక్రమాలతో కొట్టుమిట్టాడుతుందని కనీసం పరీక్షలను కూడా సరిగా నిర్వహించకపోవడం సిగ్గుచేటని అన్నారు. జూన్ 7న శాతవాహన యూనివర్సిటీ పరిధిలో న్యాయశాస్త్రానికి సంబంధించిన పరీక్షతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. మూడు రోజులుగా న్యాయశాస్త్రం పరీక్షలు యూనివర్సిటీలో నిర్వహిస్తున్నారు. ఆరవ తేదీ ఫ్యామిలీ లాకు సంబంధించిన పరీక్ష జరగ్గా శుక్రవారం కానిస్టిట్యూషనల్ లా పరీక్షలో ఫ్యామిలీ లాకు చెందిన మొదటి నాలుగు ప్రశ్నలు యథావిధిగా రావడంతో విద్యార్థులు అవాక్కయ్యారన్నారు. ఫ్యామిలీ లా ప్రశ్నపత్రంలోని ప్రశ్నలు తిరిగి నిస్టిట్యూషనల్ లా పరీక్షలో రావడంతో విద్యార్థులు ఇన్విజిలేటర్ల దృష్టికి తీసుకెళ్లారన్నారు. తమకేమీ తెలియదని, పరీక్షా విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో అరగంట తర్వాత తేరుకున్న యూనివర్సిటీ అధికారులు ఫ్యామిలీ లా పేపర్లో వచ్చిన నాలుగు ప్రశ్నలకు బదులుగా కానిస్టిట్యూషనల్ నాలుగు ప్రశ్నలను మార్చి ఇచ్చారన్నారు. అప్పటికే ఆ నాలుగు ప్రశ్నలను రాసిన విద్యార్థుల్లో ఆందోళన మొదలైందన్నారు. నాలుగు ప్రశ్నలు తప్పుగా ఇచ్చినందుకు గ్రేస్ టైం 25 నిమిషాలు ఇస్తున్నట్లు యూనివర్సిటీ అధికారులు వెల్లడించారన్నారు. న్యాయశాస్త్రానికి సంబంధించిన ప్రశ్న పత్రంలో తప్పులు దొర్లడంతో కొద్ది సేపు విద్యార్థులు ఆందో ళనకు గురయ్యారన్నారు. తప్పుల తడకగా ఇచ్చిన ప్రశ్నపత్రంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. అధికారులు చేసిన తప్పుడు నిర్ణయం వల్ల అనేక మంది విద్యార్థులు గుందరగోళానికి గురయ్యారన్నారు. విద్యార్థులకు ఆదేశాలు మార్కులు కలిపి బాధ్యులైన అధికారులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు తిరుపతి, కుమార్, మహేశ్, నవీన్, అకిల్ తదితరులు పాల్గొన్నారు.

'వినోద్‌కుమార్‌ను వెన్నుపోటు పొడిచిన మేయర్'

సుభాష్‌నగర్, జూన్ 8: వేయి కోట్ల స్మార్ట్ సిటీ నిధులు తెచ్చిన మాజీ ఎంపీ వినోద్‌కుమార్‌ను మేయర్ సునీల్‌రావు వెన్నుపోటు పొడిచారని బీఆర్ఎస్ నాయకుడు సోహన్‌సింగ్ ఆరోపించారు. శనివారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో మేయర్‌గా నగరంలోని 60 డివిజన్లలో ప్రచారం చేయాల్సి ఉండగా, తన డివిజన్‌కే పరిమితం అయ్యారని ఆరోపించారు. 60 డివిజన్లలో కేవలం 19వేల ఓట్లు కూడా రాలేదని, అందుకు మేయర్ అవినీతి పాల్పడడం వల్లనే ఓట్లు తగ్గాయని ఆరోపించారు. శాసనసభ ఎన్నికల్లో పార్టీ మారిన కార్పొరేటర్లు పార్లమెంట్ ఎన్నికల సమయంలో మరారని, వారిని ఆపే ప్రయత్నంచేయని మేయర్ చేయలేదన్నారు. నగరంలో సుమారు 3వేల కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, అయితే మేయర్ చేసిన అవినీతి వల్ల ఎంపీ ఎన్నికల్లో ఓడిపోయారన్నారు. వినోద్‌కుమార్ ఓటమికి బాధ్యత వహిస్తూ మేయర్ పదవికి రాజీనామా చేయాలన్నారు. నెలకు ఒకసారి నిర్వహించాల్సిన నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశాన్ని, అనమ్మతి భయానికి ఆరునెలలకు ఒకసారి అయినా నిర్వహించడం లేదన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్ కమల్‌జిత్‌కౌర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రెయిన్ ట్యూమర్‌కు సరైన సమయంలో చికిత్స అందించాలి



మాట్లాడుతున్న డాక్టర్ బోగ వెంకటేష్

సుభాష్‌నగర్, జూన్ 8: బ్రెయిన్ ట్యూమర్‌కు సరైన సమయంలో చికిత్స అందిస్తే భయపడాల్సిన అవసరం లేదని మెడికవర్ ఆసుపత్రి న్యూరో సర్జన్ డాక్టర్ బోగ వెంకటేష్ అన్నారు. శనివారం వరల్డ్ బ్రెయిన్ ట్యూమర్ డే సందర్భంగా ఆసు పత్రిలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదడులో ఏర్పడే ప్రతి గడ్డ బ్రెయిన్ ట్యూమర్ గానే పరిగణిస్తారని తెలిపారు. తీవ్రమైన తలనొప్పి, వాంతులు, మూర్ఛ రావడం, కంటి సమస్యలు, మాటలు సరిగా మాట్లాడక పోవడం, ప్రవర్తనలో మార్పు, మతిమరుపు లాంటివి ఈ వ్యాధి లక్షణాలు అని అన్నారు. ఈ లక్షణాలు ఉన్నవారు డాక్టర్లను సంప్రదించినట్లైతే బ్రెయిన్ ఎంఆర్ఐ లేదా సీటీ స్కాన్ పరీక్షలు చేస్తారన్నారు. వీటిలో కొన్ని క్యాన్సర్‌తో సంబంధం ఉన్నవి, మరికొన్ని లేనివి ఉంటాయని తెలిపారు. బయాప్సీ ద్వారా మాత్రమే క్యాన్సర్‌ను గుర్తించడం వీలవు తుందన్నారు. 20 ఏళ్ల క్రితం ట్యూమర్ సర్జరీకి ప్రస్తుత చికిత్సకు చాలా తేడా ఉందన్నారు. ప్రస్తుతం ఆధునాతన వైద్య పద్ధతుల ద్వారా 90 శాతం సర్జరీలు సక్సెస్‌ఫుల్‌గా చేయగలుగు తున్నామని అన్నారు. సరైన సమయంలో చికిత్స అందించగలిగితే మంచి ఫలితాలు ఉంటాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి మల్లారెడ్డి, మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, హెచ్ఆర్ మేనేజర్ ఈశ్వర్, ఆపరేషన్ మేనేజర్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో జిల్లా క్రీడాకారుల ప్రతిభ


రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో చాంపియన్‌షిప్ సాధించిన జిల్లా క్రీడాకారులు

కరీంనగర్ స్పోర్ట్స్, జూన్ 8: తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌గా జిల్లా పురుషుల జట్టు నిలిచింది. ఈనెల 6,7తేదీల్లో హన్మకొండలో జరిగిన తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జిల్లా పురుషులు, బాలుర క్రీడాకారులు పలు వయస్సు విభాగాల్లో పతకాలను సాధించి, రాష్ట్ర చాంపియన్‌షిప్‌గా నిలిచారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నందెల్లి మహిపాల్, కడారి రవి తెలిపారు. వీరిలో ఈ.విష్ణువర్ధన్ 20 కి.మీ.రేస్ వాక్‌లో బంగారు పతకం, షైజాల్‌లో, ట్రిపుల్‌జంప్‌లో వివేకానంద కాంస్య పతకాలను సాధించారని అన్నారు. కె.రవి 800 మీటర్ల పరుగులో రజత, 1500 మీటర్ల పరుగులో కాంస్యపతకాన్ని, కె.సోమా జావలిన్‌త్రోలో రజత, సంతోష్ 3వేల మీటర్ల స్ట్రీపుల్ చేజ్‌లో కాంస్యపతకాన్ని సాధించారని అన్నారు. మహిళల విభాగంలో సి.హెచ్.పూజ నాన్ జంపులో బంగారు, వి.భార్గవి 400 మీటర్ల హర్డిల్స్‌లో, 800 మీటర్ల పరుగులో రజత పతకాన్ని సాధించిందని పేర్కొన్నారు. 10 సంవత్సరాల బాలుర విభాగంలో నరేన్ లాంగ్ జంపులో రజత, ఫైజాన్ 150 మీటర్ల పరుగులో కాంస్య పతకాన్ని, 14 సంవత్సరాల బాలుర విభాగంలో జి.సక్షిత 100 మీటర్ల పరుగులో బంగారు, 18 సంవత్సరాల బాలుర విభాగంలో విక్రమ్ డిస్కస్‌త్రోలో బంగారు పతకాలను సాధించారని అన్నారు. అలాగే కంబైండ్ ఈవెంట్‌లో సాత్విక్ రజత పతకాన్ని సాధించారని తెలిపారు. చాంపియన్‌షిప్‌తో పాటు పతకాలను సాధించిన క్రీడాకారులను, శిక్షణ ఇచ్చిన కోచ్‌లు తిరుపతి, వడ్లకొండ కృష్ణలను అథ్లెటిక్స్ అసోసియేషన్ సభ్యులు హరికిషన్, గంగారెడ్డి, సర్దార్ బిషన్‌సింగ్, జస్బీర్‌సింగ్, రాజగోపాలాచారి, లక్ష్మణ్, చంద్రశేఖర్, రమేశ్ అభినందించారు.

అధిక లోడ్‌తో వెళ్తున్న బూడిద లారీలు

- మంత్రి పొన్నం ప్రభాకర్ కనుసన్నల్లోనే అక్రమ రవాణా

- ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి

హుజూరాబాద్, జూన్ 8: రామగుండం ఎన్టీపీసీ నుంచి అధిక లోడ్, వే బిల్లు లేకుండా వందలాది బూడిద లారీలు వెళ్తున్న ట్రాన్స్‌పోర్టు అధికారులు పట్టించుకోవ డం లేదని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణ శివారులో రామగుండం నుంచి వెళ్తున్న రెండు బూడిద లారీలను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి శనివారం అడ్డుకున్నారు. లారీలను వేబ్రిడ్జిపై తూకం వేయించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కనుసన్నల్లోనే రామగుండం ఎన్టీపీసీ నుంచి ఎలాంటి వే బిల్లు లేకుండా అధిక లోడ్‌తో ఖమ్మం జిల్లాకు బూడిదను తరలి స్తున్నారన్నారు. లారీలో 32టన్నులు పోవాల్సి ఉండగా, 80 టన్నుల వరకు బూడిద తీసుకెళ్తున్నారన్నారు. రోజు వందలాది లారీలు హుజూరాబాద్ నుంచి ఖమ్మం జిల్లాకు వెళ్తున్న అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఈ రవాణా ద్వారా వంద కోట్ల రూపాయల స్కామ్ జరుగుతున్న ప్రభుత్వం చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారాన్ని అడ్డం పెట్టుకొని లక్ష లాది రూపాయలు దండుకుంటున్నారని చెప్పారు. అవినీతికి పాల్పడుతున్న పొన్నం ప్రభాకర్‌ను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

రైతులకు సేవలు అభినందనీయం

జమ్మికుంట రూరల్, జూన్ 8: రైతులకు సేవ చేయడంలో సొసైటీల సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామంలో శనివారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్‌తో పాటు ఆయిల్ చేంజ్, ఏటీఎంలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశామని తెలిపారు. రైతులకు న్యాయమైన పెట్రోల్ అందించనున్నామ ని తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, సొసైటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, సీఈవో రవి, వరంగల్ కోఆపరేటివ్ మోటివేటర్ పొనగంటి రాజయ్య, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి కృషి

ఇల్లందకుంట, జూన్ 8: గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్‌ఎంపీ, పీఎంపీ సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని శ్రీరామ ఆదర్శ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మండల జయమూర్తి అన్నారు. మండల కేంద్రంలో గ్రామీణ వైద్యుల సమావేశం శనివారం జిల్లా అధికార ప్రతినిధి పైడిపల్లి భీమన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ ఆదర్శ వైద్యుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. అధ్యక్షుడిగా మండల జయమూర్తి, ప్రధాన కార్యదర్శిగా పాకాల తిరుపతి, కోశాధికారిగా కోడం శంకర్, గౌరవ అధ్యక్షుడిగా సరికొండ సాంబమూర్తి, ఉపాధ్యక్షులుగా దొంతుల రాజేశం, కొండంరాం, ప్రచార కార్యదర్శిగా అర్జున్, సంయుక్త కార్యదర్శిగా విరంజిని, సహాయ కార్యదర్శిగా సురేష్, ఎడిట్ కమిటీ మెంబర్‌గా ఎడ్ల నమ్మన్న, అధికార ప్రతినిధిగా సదానందం, గౌరవ సలహాదారులుగా కొత్త శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

కమీషన్ల కోసం లారీలను అడ్డుకున్న ఎమ్మెల్యే

- ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి

జమ్మికుంట, జూన్ 8: కమీషన్ల కోసమే ఎన్టీపీసీ నుంచి వస్తున్న బూడిద లారీలను ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అడ్డుకున్నారని ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి అన్నారు. శనివారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లారీల యాజమానుల వద్ద డబ్బులు వసూళ్లు చేసేందుకు ఎమ్మెల్యే కొత్త నాటకానికి తెర లేపారన్నారు. ఈ ప్రాంతంలో నిత్యం అధిక లోడుతోనే వందలాది ఇసుక లారీలు నడిచాయని చెప్పారు. వావిలాల, తనుగుల, గండ్రపల్లి, శాయంపేట, దర్గాం, కొత్తపల్లి, జమ్మికుంట రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శిస్తే హక్కు కౌశిక్‌రెడ్డికి లేదని చెప్పారు. మంత్రిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. సమావేశంలో మాజీ సర్పంచులు తిరుపతిరెడ్డి, రమేష్ పాల్గొన్నారు.

'మంత్రిపై ఆరోపణలు సరికాదు'

సైదాపూర్, జూన్ 8: పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయామనే మనస్తాపంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్, ముసిగంటి సంతోష్, చాడ కొండల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. లారీల యజమానుల నుంచి 100 కోట్లు తీసుకున్నారని మతి భ్రమించి మాట్లాడుతున్నారని తెలిపారు.

'మంత్రిపై ఆరోపణలు చేస్తే సహించం'

ఇల్లందకుంట, జూన్ 8: మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అసత్యపు ఆరోపణలు చేస్తే సహించబోమని ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మేకల ఉపేందర్, ఉపసర్పంచ్ సుభద్ర అన్నారు. శనివారం ఇల్లందకుంటలో ఆయన విలేకరులతో మాట్లాడారు. మంత్రిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే కౌశిక్‌రెడ్డిని హుజూరాబాద్‌లో తిరగనియ్యమని హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

చొప్పదండి, జూన్7: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముల్కల కుమార్ అన్నారు. మండలంలోని రేవెల్లి గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులతో పాటు నిపుణులైన విద్యార్హులచే బోధన జరుగుతుందని వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులు బోధనలో అనుభవజ్ఞులని, పిల్లలకు సులభంగా అర్థమయ్యేలా పాఠాలు చెబుతారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సిరిపు రం ఆనందం, సునన్య, రాజిరెడ్డి, అరుణశ్రీ, లలిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

'గుట్కా విక్రయాలను అరికట్టడంలో అధికారుల నిర్లక్ష్యం'

భగత్‌నగర్, జూన్ 8: గుట్కా విక్రయాలను అరికట్టడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం జిల్లా కౌన్సిల్ సభ్యుడు పైడిపల్లి రాజు అన్నారు. నగరంలో గుట్కా విక్రయాలు, నిషేధిత పొగాకు ఉత్పత్తుల విక్రయాలు యథేచ్ఛగా కొనసాగుతున్నా సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారన్నారు. నిషేధిత పొగాకు ఉత్పత్తులు, గుట్కా, నిల్వలపై దాడులు చేయాలని లేని పక్షంలో సీపీఎం ఆధ్వర్యంలో నిషేధిత వస్తువులను అడ్డుకుంటామని హెచ్చరించారు.

కెమెరామెన్‌ను పరామర్శ

కరీంనగర్ అర్బన్, జూన్ 8: ఐడీఎలం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీవీ9 కెమెరామెన్ నరేష్‌ను శనివారం టీపీసీసీ అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నరేష్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయనకు మెరుగైన చికిత్స అందించాలని వైద్యు లను కోరారు. అనంతరం నరేష్ కుటుంబసభ్యులను పరామర్శించి, తన వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రహమాన్, కాంరెడ్డి రాంరెడ్డి, అమీర్ తదితరులున్నారు.

లయన్స్‌క్లబ్ కార్యవర్గం

సుభాష్‌నగర్, జూన్ 8: శాతవాహన లయన్స్‌క్లబ్ కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చెన్నమనేని రామమోహన్ రావు, కార్యదర్శిగా డాక్టర్ ఎల్లాల లక్ష్మారెడ్డి, కోశాధికారిగా పచ్చునూరి సురేందర్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామమోహన్‌రావు మాట్లాడుతూ సమాజ ఉపయోగకరమైన శాశ్వత కార్యక్రమాలను చేపడతామని అన్నారు. కార్యక్రమంలో అనంతుల శివప్రసాద్, వాలెటి శ్రీనివాస్‌రావు, ఇడుకుల్ల ఆనంద్, నడిపెల్లి ప్రసాద్‌రావు, బోయినపల్లి నర్సింగరావు, యాదగిరి శేఖర్‌రావు, కోట సత్యం, మల్లిపెల్లి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

●బాలాజీనగర్ లయన్స్‌క్లబ్, శ్రీనిధి లయన్స్‌క్లబ్ కార్యవర్గాలను ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వంగల సంతోష్‌రెడ్డి, వొంటెల అనిల్‌కుమార్, కార్యదర్శులుగా అనిశెట్టి రవీందర్‌రెడ్డి, గడ్డం కుమార్‌రెడ్డి, కోశాధికారులుగా గాజుల రమేష్, చీల శ్రీనివాస్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ కౌన్సిల్ చైర్మన్ హన్మంత రాజిరెడ్డి, సింహరాజు కోదండరాం, ఎంపీ రవీందర్, వలిటి శ్రీనివాసరావు, సామ రాజేంద్రప్రసాద్, కొండ రాంబాబు, గాలిపెల్లి వెంకట్, విష్ణువర్ధన్‌రెడ్డి, తిరుమలేశ్, కోమల్‌రెడ్డి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ సమస్యల పరిష్కారానికి కృషి

-కార్పొరేటర్ ఆకుల నర్మద

కరీంనగర్ టౌన్, జూన్ 8: డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషిచేస్తానని 11వ డివిజన్ కార్పొరేటర్ ఆకుల నర్మదనర్సయ్యపటేల్ అన్నారు. శనివారం కొత్తగా ఏర్పాటు చేసిన మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డివిజన్‌లో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించాలని ఎన్‌పీడీసీఎల్ అధికారిని కలిసి వినతిపత్రం ఇవ్వడంతో మూడు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారని, వీటితో విద్యుత్ సమస్యలు చాలా మేరకు పరిష్కరింపబడతాయన్నారు.

అసంపూర్తిగా వదిలిన రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను పూర్తి చేయించేందుకు కృషిచేస్తున్నానని, మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లగా త్వరలోనే రోడ్లు, డ్రైనేజీ పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారని అన్నారు. డివిజన్ సమస్యలన్నింటిని దశలవారిగా పరిష్కరిస్తూ అభివృద్ధికి కృషిచేస్తున్నానని, ప్రజలు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎన్‌పీడీసీఎల్ ఏఈ శ్రీనివాస్, లైన్‌మెన్ అంజయ్య, ఆకుల ఎల్లయ్య, నర్సయ్య, రక్షక సంఘం అధ్యక్షుడు సంపత్, రాజేందర్, శ్రీనివాస్, కొమ్ము అనిల్, డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

రామోజీరావుకు ఘన నివాళి

కరీంనగర్ టౌన్/భగత్‌నగర్, జూన్ 8: ఈనాడు, ఈటీవీ సంస్థల అధినేత రామోజీరావు మృతి పట్ల మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్‌రావు, ఎంపీ బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ యాదగిరి సునీల్‌రావు సంతాపం వ్యక్తం చేశారు.

●హుజూరాబాద్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించారు.

●శంకరపట్నం: మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి శనివారం ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో కొరివి, నరేందర్, జగన్మోహన్‌రెడ్డి, సారయ్య, రాములు, శ్రీనివాస్, శివారెడ్డి, రాజు, మొగిలి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర సదస్సుకు తరలిరావాలి

శంకరపట్నం, జూన్ 8: హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సుకు మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ద రాజు కోరారు.

శనివారం శంకరపట్నం మండలంలోని లింగాపూర్, కొత్తగట్టు, మెట్‌పల్లి గ్రామాల్లో ఉపాధిహామీ పని ప్రదేశాల్లో నందర్భంగా రాష్ట్ర సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో యుగంధర్, మల్లయ్య, కొంరయ్య, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

గంగాధర, జూన్ 8: గంగాధర మండలం ఉప్పరమల్యాలకు చెందిన వివిధ కారణాలతో మృతి చెందగా మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ వారి కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

12న దుకాణాలకు వేలం

గన్నేరువరం, జూన్ 8: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆధీనంలో ఉన్న శ్రీలక్ష్మీనరసింహస్వామి షాపింగ్ కాంప్లెక్స్ లోని వ్యాపార దుకాణాల సముదాయానికి, వారసంతకు 12న గ్రామ ప్రత్యేక అధికారి నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వేలంపాటను నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గలవారు వేలంలో పాల్గొనాలని కోరారు.

ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

రామడుగు, జూన్ 8: రామడుగులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న హ్యాండ్‌బాల్ శిక్షణ వేసవి శిబిరం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి బి లక్ష్మణ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు గ్రామీణ ప్రాంతాల్లో యువతను ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీనివాస్, బర్మన్‌తిలీ, కృష్ణ, ప్రభాకర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

రామడుగు, జూన్ 8: రామడుగు క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రీమియం లీగ్ క్రికెట్ పోటీలను ఐదవ సింగిల్‌విండో అధ్యక్షుడు వీర్ల వెంకటేశ్వర్‌రావు తదితరులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, ఆనందరెడ్డి, ప్రవీణ్, ప్రశాంత్, అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.